కీర్తనలు

# రామ నామామృతం



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# శ్రీరామనామామృతము.

గ్రంథకర్త.

## ఆవంత్స వేంకటరత్నము.

సహాయోపాధ్యాయుఁడు.

బోర్డుయెలిమెంటరీపాఠశాల.

ఆనూరు.

పెద్దాపురం తాలూకా.

తూర్పు గోదావరిజిల్లా.

మొదటి కూర్పు.

శ్రీవిద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాల,

పిఠాపురం.

1935

[illegible] [వెల రు 0-3-0

# శ్రీ రామ నామామృతము.

"గత మేమో యీలీల" వలె.

౧

మహేశ పుత్రి మమ్ముల। ప్రేమ నేలెడి వాఁడవీవె
ప్రేమ నేలెడి వాఁడ వీవె । విఘ్నేశ్వరా ॥మ॥

ఎట్టి పనులు చేయ నున్న । ఏకదంత నిన్నె తొలుత
గట్టిగాను తలఁచ వలెనుగా
గట్టిగాను తలఁచి నంత । ఘన మగు నీ మహిమచేత
కాని కార్యమెద్ది లేదుగా ॥మ॥

నిశ్చల మగు చిత్తమునను । నిన్ను స్మరణ చేయు జనుల
నిక్కముగను బ్రోతువఁట గదా
నిక్కముగను బ్రోతువఁట । టక్కరులను గానవఁట
చక్కనైన దేవుఁడవయ్యా ॥మ॥

అప్పు డనుచు నిప్పుడనుచు । అనుని సనుచు నెంచఁబోక
నధిక భక్తి కలిగి యున్న
అధిక భక్తి కలిగియున్న । నరయ నీ మహోత్సవంబు
నెప్పుడైనఁజేయవచ్చుగా ॥మ॥

ప్రేమ భక్తులఁదలఁచువారల
ప్రేమ భక్తులఁ దలఁచు వారలఁ। బ్రియ మెలర్పఁగాచునిన్ను
విడువకుండఁ దలఁచు చుందుము ॥మ॥

"నిన్నుఁ గపయుటే నా కన్నిఁట" వలె

౨

నిన్ను స్మరియించిన నా। కెన్నటికైన ముక్తి యని
యెన్నితి నో రామ నన్ను బ్రోవుమా
బ్రోవుమ దయఁ జూడుమ నను। గావును శ్రీరామా ॥ని॥
౧. ఆత్మలోన నీ నామము। అనవరతముఁ దలఁచినంత
పాతకంబు లెల్ల భువిని। బాయు ననుచు వింటిరామ ॥ని॥
౨. దీన జనులఁ బోషింపఁగ। దిక్కు నీవె యనుచు మదిని
అనయము నిను దలఁచు చుంటి। ఆదరింపు వేగ రామ॥ని॥
3. వరలు పిఠాపురమున। వాసుఁడైన ఆవంత్స
వేంకటరత్నము తెల్పె। వినయముగను దీని రామ ॥ని॥

"ముసె నాదె నాల" వలె.

3

శ్రీ జానకిరామా। చిత్తమందునఁదలఁచుచు నుంటిని
శీఘ్రి మేలుమా। ఓరామా? చింతఁదీర్పుమా ॥శ్రీ॥
౧. మంచిచెడ్డలె। మహిని నిలచును। మానవాళికిచూడఁగన్

౨. భక్త జనులను । భంగపుచ్చెడి । పాతకుఁడ నే గానయా
ముక్తికై నినుశక్తికొలఁదిని । భక్తిఁదలఁచెదువాఁడనే ॥శ్రీ॥
3. వాసిగా శ్రీ । పీఠికాపుర । నాసుఁడావంత్సవేంకట
రత్నమును । బ్రోచునటుల । రయముతో నను బ్రోవుమ॥శ్రీ॥

## ౪

ఓఓఓఓఓ రామయనినినునేపిలుచుచుండఁబలుకఁగూడదా॥ఓ॥
౧. పలుమరు నిను పిలుచుచుండ । పలుకనేల శ్రీరామా!
పగవాఁడనే?ఖగ వాహన!జగ మేలెడి దొరవుగావ? ॥ఓ॥
౨. భక్తజనులఁబ్రోతువని । పరమాత్మా!నిను నిరతము
తలఁచు చుండ,పలుకవేల? పలుకవింతి నకట! దేవ! ॥ఓ॥
3. వాలి నణచి సుగ్రీవుని । సాంభఁదీర్చి యేలితివి
మానవుఁడను,నన్నేలవ! వానరంబు పాటిగాన ॥ఓ॥
౪. రామ రామ యనుచు మదిని । వేమరు నిను గొలుచుచుండ
శక్తి లేద? భక్తునేల?రక్తి లేదనాపిలుపు? ॥ఓ॥
౫. కన్న తండ్రి వీవెయని । నిన్నె నమ్మి యుంటిఁగాద
వేంకటరత్నమునేలెడి । విధము లేదె ననుబ్రోవఁగ ॥ఓ॥

" ఆహా యౌవన సౌభాగ్యములను " వలె.

## ౫

రక్షకుఁడవు నీవేయని మనమున।రామా! నిను దలఁతున్

౧. కరములు మోడ్చితి । కరుణయే లేదా?
కరివరదా! యింత, కఠిన మదేలా?
పలుమరు వేడితి । పాదము లంటితి
పలుకవు, కోపమ? । భక్తుని పైని ||క||

౨. మొఱవినవా రామ? యింకనైనా ముమ్మాటికిని నిన్నే నమ్మితి
మూర్ఖుఁడ ననుచును విడువకుమా నను,
మొండిపట్టు పట్టితినే రామా!
మోమొకసారిటు చూపవ? రామా! ||క||

౩ వేడ్క నీదగు భక్తుని । వేంకటరత్నమున్
కరుణ తోడుతఁ । గాచుచుండుట లేదా?
పరమాత్మా! పరంధామా! । పరమపురుషా!
నిన్నేమ నంటిసి? । నన్నేలఁ బ్రోవవు?
నిన్నే ప్రార్థించుచు । నీవే దిక్కంటిని
ఇఁకనైన న । న్నేలగరావా? ||క||

" మోహన మురళీలోల " వలె.

౬

నిను మదిఁ దలఁచెద రామా!
జయరామా! గుణధామా! శ్రీరామా! సీతారామా ||ని||

౧ నిజముగ నిన్నే నమ్మితి రామా!
నీపదముల నేవిడువను రామా!

నను దయఁగను శ్రీరామా !
పరంధామా! సీతారామా! ఓరామా! శ్రీరఘురామా ॥ని॥
౨ కాచిన మానిన నీవేగాదా?
కరిరాజును దయనేలఁగ లేదా?
కరుణామయుఁడవు గాదా?
దయరాదా? నామీఁద । బ్రోవరాదా? నేనింతచేదా ॥ని॥
౩ కోరిన కోరిక లీయవదేల?
కూరిమితో నన్నేలవదేల?
కోపముఁ జూపెదవేల?
నన్నేల, జాగేల? శ్రీలోలా! । నీకిది మేలా? ॥ని॥
౪ వేంకటరత్నము నేలెడు దేవా!
వేవిధముల నిన్ను వేఁడితిఁ గావ,
వేగమె నీవిటు రావా?
ననుగనవా? మొఱవినవా?।ముదమీవా? నాతో తగవా ॥ని॥

" రామభజనమే " వలె.

౭

రాముఁడే గాక । రక్షకుఁ డెవఁడు?
మఱవక రాముని । మాటిమాటికి తలఁచుఁడీ ॥రా॥
౧ సంసారాంబుధి । సరగున దాఁటఁగ
జానకీనాథుఁడే । చుక్కాని నౌక ॥రా॥

# శ్రీరామనామామృతము

౨ కష్టమార్గముల । గ్రక్కునఁ గడవఁగ
సీతారాముఁడే । స్థిరమగు బాట ॥రా॥
పాపాటవులను । భగ్నమొనర్పగ
భద్రాద్రీశుఁడే । పదునగు హేతి ॥రా॥
౩ వేంకటరత్నమున్ । వేడ్కతో నేలగ
కోదండరాముఁడే । కోరిన దేవుఁడు ॥రా॥

"ఆహా! ఏమి! సౌభాగ్యము" వలె

౫

రామా! నీకు! న్యాయ్యమా?
ఎంతవేఁడిన, నాతోడ నేమియుఁ బలుకవేలా ॥॥రా
౧ నిను స్మరియించుట నేమఱచితినా
ఘనుఁడను నేనని గర్వపడితినా ॥రా॥
౨ మొఱలిడుచుంటిని మోమిటు చూపవా
కరుణాభుఁడవై కావగ రావా ॥రా॥
౩ జగములనేలెడు స్వామివంటిని
నిగమవేద్యుఁడవు నీవేయంటిని ॥రా॥
౪ వేంకటరత్నము వేఁడగ మిగుల
పంకజనాభా! పంతమదేల? ॥రా॥

"రంగా రంగా" వలె

౬

రామా రామా రామా రామా। రామా రామా యనుఁడీ
రమ్యమైన శ్రీరామనామమును। రయమున స్మరియించండీ॥ రా॥

౧ నీరజనాభుని నిశ్చలత్వమున । నిరతము స్మరియించండీ
కరుణతోడ నా శ్రీకాంతుఁడు మిము। కాపాడును నమ్మండీ॥ రా॥

౨ తల్లిదండ్రులు బంధుమిత్రులు । దారసుతాదులు కల్ల
బల్లిదుఁడగు శ్రీరామచంద్రుఁడే। బంధువు జగములకెల్ల ॥ రా॥

3 ఆటీననుచును యిస్పేటనుచును । అనవరతంబును మీరు
ఆటల నాడినదాఁటును కాలము। హరియనుఁడీ పలుమారు॥ రా॥

౪ వాయువేగమున కాలచక్రమహా । పరుగిడుచుండే టపుడు
హాయిగఁ గూర్చునిక బుధులఁ జెప్పిన। హరిస్మరణంబిక నెపుడు॥ రా॥

౫ తాళమదేలి? తంబురయేల?। తబలయు సుతియును నేల?
కాళియమర్దను స్మరణకు వలయును। గాఢచిత్తమే వేళ ॥ రా॥

౬ నీటిబుగ్గవలె నిల్వని పదవులు। నిత్యములనుచును దలఁచి
ఏటికి థాటీచేసెద రయయో। ఇనకులతిలకుని మఱచి ॥ రా॥

౭ తుచ్ఛసుఖమునకు పరసతిఁ గోరి। తులువలు కాబోకండీ
స్వేచ్ఛాత్ముండగు సీతారాముని। స్మరియించుచు మెలగండీ॥ రా

౮ ఎంత చదివినను యెన్ని నేర్చినను। హీనుఁడు హీనుఁడె సుండీ
మంతదైనఁ జదువనివాఁడైనను। సుజ్ఞానియె ఘనుఁడండీ ॥ రా॥

౨ కష్టమార్గముల । గ్రక్కునఁ గడవఁగ
సీతారాముఁడే । స్థిరమగుబాట ॥రా॥

౩ పాపాటవులను । భగ్న మొనర్పఁగ
భద్రాద్రీశుఁడే । పదునగు హేతి ॥రా॥

౪ వేంకటరత్నమున్ । వేడ్కతో నేలఁగ
కోదండరాముఁడే । కోరిన దేవుఁడు ॥రా॥

" అహా! ఏమి! సాభాగ్యము " వలె

౨

రామా! నీకు! న్యాయ్యమా?
ఎంతవేఁడిన, నాతోడ నేమియుఁ బలుకవేలా ॥రా

౧ నిను స్మరియించుట నేమఱచితినా
ఘనుఁడను నేనని గర్వపడితినా ॥రా॥

౨ మొఱలిడుచుంటిని మోమిటు చూపవా
కరుణాభుఁడవై కావగ రావా ॥రా॥

౩ జగములనేలెడు స్వామివంటిని
నిగమవేద్యుఁడవు నీవేయంటిని ॥రా॥

౪ వేంకటరత్నము వేఁడగ మిగుల
పంకజనాభా! పంతమదేల? ॥రా॥

"రంగా రంగా" వలె

౬

రామా రామా రామా రామా।రామా రామా యనుఁడీ
రమ్యమైన శ్రీరామనామమును।రయమున స్మరియించండీ॥రా॥
౧ నీరజనాభుని నిశ్చలత్వమున । నిరతము స్మరియించండీ
కరుణతోడ నా శ్రీకాంతుఁడు మిము।కాపాడును నమ్మండీ॥రా॥
౨ తల్లిదండ్రులు బంధుమిత్రులు । దారసుతాదులు కల్ల
బల్లిదుఁడగు శ్రీరామచంద్రుఁడే।బంధువు జగములకెల్ల ॥రా॥
3 ఆటీననుచును యిస్పేటనుచును । అనవరతంబును మీరు
ఆటల నాడినదాఁటును కాలము।హరియనుఁడీ పలుమారు॥రా॥
౪ వాయువేగమున కాలచక్రమునా । పరుగిడుచుండే టపుడు
హాయిగఁగూర్చునికబురులఁజెప్పిన।హరిస్మరణంబిక నెపుడు॥రా॥
౫ తాళమదేలి? తంబురయేల?।తబలయు సుతియునునేల?
కాళియమర్దను స్మరణకువలయును।గాఢచిత్తమే వేళ ॥రా॥
౬ నీటిబుగ్గవలె నిల్వని పదవులు।నిత్యములనుచును దలఁచి
పటికి ధాటీచేసెద రయయో।ఇనకులతిలకుని మఱచి ॥రా॥
౭ తుచ్ఛసుఖమునకు పరసతిఁగోరి।తులువలు కాబోకండీ
స్వచ్ఛాత్ముండగు సీతారాముని।స్మరియించుచు మెలగండీ॥రా॥
౮ ఎంత చదివినను మెన్ని నేర్చినను।హీనుఁడు హీనుఁడె సుండీ
పంతమైనఁ జదువనివాఁడైనను।సుజ్ఞానియె ఘనుఁడండీ ॥రా॥

౯ ఏటికనృతము చీటికిమాటికి । యేది శాశ్వతము మనకు?
తాటిపట్టయీ నాలుకయా యది?।దబ్బులలెందుకు మనకు?॥రా
౧౦ వాదముతో పనియేల? నెంతటి । వారలకైనను గాని
నుదుటను వ్రాసినవ్రాలు తప్పునె?।నూరేండ్లెత్తినఁగాని॥రా॥
౧౧ వేంకటరత్నము వేఁడుచునున్న।విభుఁడా రాముఁడె సుండీ
లోకేశుండగు రాముని దలఁచిన।లోటేమియు రాదండీ॥రా॥

"రారాధీలోలా" వలె.

## ౧౦

కృష్ణా! శ్రీకృష్ణా! గోపాలా! కృపఁజూడవదేలా ॥కృ॥
౧ నిరతము నీమ్రొదు । చరణము లేమది। నెరనమ్మియుంటినిరా।
గోపాలా । నెరనమ్మియుంటినిరా ।
నెరనమ్మియుంటినిరా । గోపాలా । నీవె దిక్కంటినిరా ॥కృ॥
౨ భక్తులఁ బ్రోచెడి । భారము నీదని । బాగుగ నెఱిఁగితిరా।
గోపాలా । బాగుగ నెఱిఁగితిరా।
బాగుగ నెఱిఁగితిరా । గోపాలా । బాధలఁ బెట్టకురా ॥కృ॥
౩ రాధాకృష్ణా! రమ్మనిపిలువా । రయమున రావేరా।
గోపాలా । రయమున రావేరా।
రయమున రావేరా । గోపాలా । రక్షింపలేవఁటరా ॥కృ॥
౪ తల్లియుఁ దండ్రియు।దైవము నీవని। తలఁచుచు నుంటినిరా।

గోపాలా । తలఁచుచు నుంటినిరా।
తలఁచుచు నుంటినిరా । గోపాలా । దర్శన మీవలెరా॥కృ॥

౫ శక్తికొలఁది నిను । భక్తిని గొలుతు । ముక్తిని నీవలెరా।
గోపాలా । ముక్తిని నీవలెరా।
ముక్తిని నీవలెరా । గోపాలా । రక్తిగఁ బిలచెదరా ॥కృ॥

౬ ద్రౌపదినేలిన । దైవము నీవని । దాసుఁడనైతినిరా।
గోపాలా । దాసుఁడనైతినిరా।
దాసుఁడనైతినిరా । గోపాలా । ధన్యుఁడనైతినిరా ॥కృ॥

౭ పేదకుచేలుని । ప్రేమఁ బ్రోచితివని । ప్రియమునఁ బిలచితిరా।
గోపాలా । ప్రియమునఁ బిలచితిరా।
ప్రియమునఁ బిలచితిరా । గోపాల । పేదనుగానఁటరా॥కృ॥

౮ గజరాజునేలిన । ఘనుఁడవు నీవని । గట్టిగఁ బిలచితిరా।
గోపాలా । గట్టిగఁ బిలచితిరా।
గట్టిగఁ బిలచితిరా । గోపాలా । కరములు మోడ్చితిరా॥కృ॥

౯ వేంకటగత్నవరద। వేఁడుచుంటినిగాదా। విన్నపములు వినరా।
గోపాలా । విన్నపములు వినరా।
విన్నపములు వినరా । గోపాలా । వేగమెయిటురారా ॥కృ॥

"ఆరేసయ్యా" వలె

౧౧

మాతల్లీ । శుభముల నిచ్చుతల్లీ । మమ్మేలు
నీకృపవెదజల్లి ॥మా॥

౧ రావా । మముగావ । యిది తగవా।
నిన్నే నమ్మితిమి రావా।
విన్నపములను వినవా।
మాభయములఁ దీర్ప రావా।
మొఱవినవా । మదిగనవా। యిటురావా।మముగనవా॥మా॥

౨ అమ్మా । కోపమ్మా । ముదమిమ్మా।
వందనములు గైకొను మమ్మా।
పాపంబులఁబాపు మమ్మా।
నేరము లెంచకు మమ్మా।
రావమ్మా। వరమిమ్మా। మాయమ్మా। జయమిమ్మా॥మా॥

3 అవంత్స । వేంకట । రత్నమును।
సదయ వైయేలెడు మాతా।
దయఁగనవుమాదగువాత్రితా।
మమ్మేలుము లోకమాతా।
ఇది వింతా। మేమెంతా । వినుమంతా । నిజమంతా॥మా॥

"గగనాయిది" వలె.

## ౧౨

హారతిఁ గై కొనుమా । ఆదరమునసో సీతారామా ॥హా॥

౧ శాంతస్వభావా । సత్యస్వరూపా।
సదయహృదయనిను। సతతముఁ దలఁతుము ॥హా॥

౨ కోపముఁ బూనకు । కొంచెంబై నను।
కుట్టిలముగదా । కొలుచుచు నుంటిమి ॥హా॥

3 జయజయరామా । జానకిరామా।
సన్నుతనామా । సందియమేలను ? ॥హా॥

౪ నీవే దిక్కని । నెరనమ్మితిమి।
నీరజనాభా । నీదే భారము ॥హా॥

౫ వేగమె బ్రోచెదు । విభుఁడవు నీవని।
వేంకటరత్నము । వివరించెను గద ॥హా॥

సంపూర్ణము.